క్లుప్తంగా

నేడు మంత్రి వేణు నామినేషన్


వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్: వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ బుధవారం ఉదయం 11.07 గంటలకు కలెక్టరేట్ ఆవరణలోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో నామినేషన్ వేయనున్నారు. ఈ మేరకు పార్టీ నియోజకవర్గ కార్యాలయం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బొమ్మూరులోని పార్టీ కార్యాలయానికి ఉదయం 9 గంటలకు తప్పక హాజరు కావాలని కోరింది. అక్కడి నుంచి మంత్రి వేణు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయనున్నారు.

మర్యాదపూర్వకంగా...

రాజమహేంద్రవరం రూరల్: వైఎస్సార్ సీపీ జిల్లా మైనార్టీ విభాగంలో స్థానం పొందిన పార్టీ నాయకులు మంగళవారం మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారిలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ నిజాం, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎండీ హమీద్ బాషా, ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం బాషా, సంయుక్త కార్యదర్శి అబ్దుల్ రహీం ఉన్నారు. అనంతరం ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్‌ను కలిసి, కృతజ్ఞతలు తెలిపారు.

వైభవోపేతంగా వెంకన్న చక్రస్నానం


చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకుడు

ధవళేశ్వరం: వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం రామపాదాలరేవులో చక్రస్నానం వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నిత్యహోమం, బలిహరణ కార్యక్రమాలు జరిగాయి. స్వామివారిని ఊరేగింపుగా రామపాదాలరేవుకు తీసుకువచ్చారు. అనంతరం జరిగిన చక్రస్నానం కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ సాధనాల చంద్రశేఖర(శివ), ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సురేష్, భక్తులు పాల్గొన్నారు.

నేషనల్ క్రిస్టియన్ బోర్డు కార్యవర్గం ఎంపిక


ఎంపిక పత్రం అందజేస్తున్న ప్రముఖులు

సీటీఆర్ఐ: జిల్లా నేషనల్ క్రిస్టియన్ బోర్డు నూతన కార్యవర్గ సభ్యులందరూ ప్రభు సేవలను విస్తరించాలని రాష్ట్ర నేషనల్ క్రిస్టియన్ బోర్డు అధ్యక్షుడు నవీన్ కుమార్ అన్నారు. స్థానిక ఆనందనగర్‌లోని జెరూసలేం ప్రేయర్ ఫెలోషిప్ చర్చిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని, నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్షుడు జాన్‌మాస్కో ఆదేశాల ప్రకారం ఈ ఎన్నిక చేశామన్నారు. జిల్లా ప్రెసిడెంట్‌గా వి.దాస్ బాబు, సెక్రటరీగా కె.జాన్ డేవిడ్, ట్రెజరర్‌గా డేవిడ్ నవీన్ నియమితులయ్యారు. వైస్ ప్రెసిడెంట్ అమృతరావు, ట్రెజరర్ శేఖర్ బాబు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో అక్షరశ్రీ విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ చూపిన అక్షరశ్రీ విద్యార్థులు

కంబాలచెరువు: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అక్షరశ్రీ స్కూలు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. ఆ స్కూలు డైరెక్టర్ టి.నాగరత్నం మంగళవారం మాట్లాడుతూ తమ విద్యార్థినులు యలకల వసంత, జాలపర్తి తేజస్వి 586 చొప్పున మార్కులు సాధించి, స్కూలు ప్రథమంగా నిలిచారన్నారు. మొత్తం 109 మంది పరీక్షలు రాయగా వారంతా 50 శాతం పైగా మార్కులు సాధించారన్నారు. ఈ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అకడమిక్ ప్రిన్సిపాల్ టి.మల్లికార్జునరావు, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

మద్యం కేసులో ఇద్దరి అరెస్ట్

రంగంపేట: మండలంలోని మర్రిపూడి, రంగాపురం గ్రామాల్లో సారా, మద్యం అమ్మకాలపై దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తుల్ని అరెస్ట్ చేసినట్లు ఎస్ఈబీ సీఐ ఎస్.రాంబాబు మంగళవారం తెలిపారు. మర్రిపూడి గ్రామంలో మట్టా శ్రీను వద్ద నుంచి 30 లీటర్ల సారా, రంగాపురంలో పి.అరవాలు వద్ద నుంచి మూడు మద్యం సీసాలు, ఏడు బీర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. శ్రీను, అరవాలుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు తెలిపారు.

పదింతల ఆనందం

రాజమహేంద్రవరం రూరల్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయబావుటా ఎగురవేశారు. కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థులకు దీటుగా ఫలితాలు సాధించారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ప్రోత్సాహం, పాఠశాలల్లో కల్పించిన వసతులు, ఉపాధ్యాయులు కృషి కలిసి ప్రభుత్వ పాఠశాలలను ప్రగతి పథకంలో నడిపించాయి. ఈ సందర్భంగా టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు తమ లక్ష్యాలను ఇలా తెలియజేశారు.


పేరు: కాసాని తేజస్విని
మార్కులు: 591
స్కూల్: జీపీఆర్ హైస్కూలు, బొమ్మూరు
తండ్రి: గణేష్, ఆర్టీసీ డ్రైవర్
తల్లి: రమాదేవి, గృహిణి
లక్ష్యం: ఇంజినీరింగ్ చదివి, సివిల్స్ రాయడం


పేరు: మట్టపర్తి వెంకట సత్యసాయి సింధు
మార్కులు: 590
స్కూల్: జీపీఆర్ హైస్కూలు, బొమ్మూరు
తండ్రి: శ్రీనివాస్, ఆటో డ్రైవర్
తల్లి: జాహ్నవీ దేవి, గృహిణి
లక్ష్యం: ఇంజినీరింగ్ చదవడం


పేరు: గొల్లపూడి చాందిని
మార్కులు : 571
స్కూల్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పిడింగొయ్యి
తండ్రి: జీఎస్ భగవాన్, స్కూల్ అసిస్టెంట్
తల్లి : నాగమణి, గృహిణి
లక్ష్యం: కంప్యూటర్ ఇంజినీర్


పేరు: వలపుశెట్టి అనురాధ
మార్కులు : 567
స్కూల్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శాటిలైట్ సిటీ
తండ్రి : శ్రీనివాస్, వ్యవసాయ కూలీ
తల్లి: వీరవేణి, గృహిణి
లక్ష్యం: ఇంజినీర్ కావడం

సీఎం జగన్‌తోనే రాష్ట్రానికి మేలు

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- 17వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం


17వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి, ప్రజలకు మరింత మేలు జరుగుతుందని మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. నగరపాలకసంస్థ పరిధిలోని 17వ డివిజన్‌లో ఇన్‌చార్జి చీకురుమిల్లి చిన్న ఆధ్వర్యంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొగ్గులదిబ్బ, ఆర్‌సీఎం స్కూలు ప్రాంతం, అంబికా నగర్, శంభూనగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి ప్రచార రథం ద్వారా పర్యటించారు. గడచిన 58 నెలలలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. ఎన్ని పార్టీలు, ఎన్ని జెండాలు, ఎన్ని అజెండాలతో వచ్చినా జగన్ చరిష్మా ముందు నిలబడలేరన్నారు. చంద్రబాబును తిరస్కరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మింది నాగేంద్ర, నక్కా రాజబాబు, డాక్టర్ అనసూరి పద్మలత, రాజమౌళి, అంగాడ సత్యప్రియ, దేశెట్టి కేశవ హరిప్రసాద్, నెల్లి సర్వేశ్వరరావు, దుంపా చంద్రరెడ్డి, బాబ్జీ రెడ్డి, షేక్ ఇమామ్, పడమట కామరాజు, ఎల్‌వీ ప్రసాద్, బిల్డర్ చిన్నా, చొల్లంగి సత్యగిరి, గోలి దేవకుమార్, కుడిపూడి గిరి, చాప రాజా, దమ్ము ప్రసాద్, ఓదూరి రామకృష్ణ, కోదమల ప్రకాష్ పాల్గొన్నారు.

మురమండలో..

కడియం: మరింత మెరుగైన సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే సీఎంగా జగన్ ఉండాలని మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. మురమండ గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిచ్చుగ కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి, గడచిన ఐదేళ్లలో సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే రావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పెద్దాపురం నియోజకవర్గవర్గ పరిశీలకులు గిరజాల వీర్రాజు, మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, మురమండ సర్పంచ్ అయినవిల్లి రుక్మిణీ వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ ఈదర దీనదయాల్, పార్టీ నాయకులు గారపాటి వెంకన్న మూర్తి, మెల్లిమి గంగరాజు, పైడిమల్ల సురేష్, కోప్పాక రమణ, పాతూరి బుల్లిరాజు, పల్లి ప్రసాద్, బిల్లకుర్తి చిన్నా, పైడిమల్ల శాంతి కుమారి, బలుగూరి గోవింద్, అయినవిల్లి ప్రసాద్, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య తదితరులు పాల్గొన్నారు.


మురమండలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి వేణు

టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారం


కడియం హైస్కూల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

కడియం: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మంగళవారం హెచ్‌ఎం టి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ మాట్లాడుతూ తమ విద్యార్థుల్లో 17 మంది 500 మార్కులకు పైగా సాధించారన్నారు. తాండ్ర హేమ 578 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం దక్కించుకుందన్నారు. జె.భానుప్రకాష్, కీర్తన, విజయలక్ష్మి, గౌతమి, నవ్యశ్రీ, వెంకట శ్రీసూర్య హర్షిణి, పూజిత, జోషిత, చరణ్, అపర్ణ, సౌజన్య, సంగీత, శృతి, ప్రణీత్, రాగమహి, ఫరీదా, డానియల్ పాల్ అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ, ఎస్ఎంసీ అధ్యక్షురాలు ఎస్.లక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీయుద్దీన్, తమ్మిరాజు, ప్రసాద్, హనుమంతరావు, పుష్పకుమారి, పద్మ, సువర్ణవేణి, శరత్ పాల్గొన్నారు.

వేసవి సెలవులను వినియోగించుకోవాలి

కడియం: వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వేమగిరితోట హైస్కూల్ హెచ్‌ఎం కె.జయరాజు అన్నారు. బుధవారం నుంచి వేసవి సెలవులు కావడంతో మంగళవారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆసక్తిని బట్టి వివిధ అంశాలను నేర్చుకునేందుకు సెలవులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒంటిపూట సెలవుల్లో ప్రతి రోజు మజ్జిగ పంపిణీకి సహకరించిన ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.నాగమణి, సతీష్‌బాబు, పావని, అంగన్‌వాడీ సిబ్బంది కుమారీ దేవి పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం రూరల్: మోటార్ బైక్‌పై వెళుతున్న వ్యక్తిని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్న ఘటన మోరంపూడి సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో కొవ్వూరు రూరల్ మండలం వేములూరు గ్రామానికి చెందిన వేముల మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. వేముల మల్లేష్ మట్టి పనులు చేస్తుంటాడు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటి నుంచి మోటార్ సైకిల్‌పై నామవరం మట్టి పనికి బయలుదేరాడు. రాజమహేంద్రవరం మోరంపూడి జంక్షన్ దాటి వార్త కార్యాలయం సమీపంలో వచ్చేసరికి అతడిని శాటిలైట్ సిటీ నుంచి మోరంపూడి వైపు వస్తున్న లారీ ఢీకొంది. ఈ ఘటనలో మల్లేష్ లారీ వెనుక చక్రం కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య పార్వతి ఫిర్యాదు మేరకు బొమ్మూరు ఎస్సై బి.శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వా సుపత్రి మార్చురీకి తరలించారు.

నాగరాజా మున్సిపల్ స్కూల్ సందర్శన


నాగరాజా మున్సిపల్ స్కూల్‌లో ఎంఈవో గౌరీ శంకర్

కంబాలచెరువు: చిరిగిన చొక్కా అయినా తొడుక్కో, ఒక మంచి పుస్తకం కొనుక్కో అని వీరేశలింగం పంతులు పుస్తకం విలువను ఎంతో గొప్పగా చెప్పారని సమగ్ర శిక్షా జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.గౌరీ శంకర్ అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన సీఎంఓ శ్రీనివాసరావుతో కలిసి నాగరాజా మున్సిపల్ స్కూల్‌ను సందర్శించారు. ప్రధానోపాధ్యాయిని మోటూరి మంగారాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దాతల సహకారంతో ఏర్పాటు చేసిన తరగతి లైబ్రరీని చూసి అభినందించారు. విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా లైబ్రరీ పుస్తకాలను విద్యార్థుల ఇంటికి ఇవ్వాలన్నారు. దీని నిమిత్తం ఒక రిజిస్టర్ నిర్వహించాలన్నారు. విద్యార్థులకు తరగతి వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి తరగతి ఉపాధ్యాయులు కథలు, పజిల్స్ వంటివి పంపించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని మోటూరి మంగారాణి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రోహిణి, వల్లి, శ్రీదేవి, శిరీష, రేణుక, అరుణ పాల్గొన్నారు.

వైభవంగా కన్నమాంబ జాతర


అమ్మవారి చల్లఘటాల ఊరేగింపు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక 20వ డివిజన్ నరసింహారావుపేట కన్నమాంబ వీధిలో కొలువైన కన్నమాంబ పేరంటాలమ్మ జాతరను మంగళవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం అమ్మవారి చల్లఘటాలను మేళతాళాలతో రైల్వేస్టేషన్ కన్నమాంబ గుడి వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక జీవితంలో భాగమే ధ్యానం, సంకీర్తన


మాట్లాడుతున్న కస్తూరి భాస్కర ప్రసాద్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): జ్యోతి ధ్యానం, దైవనామ సంకీర్తన నిత్య ఆధ్యాత్మిక జీవితంలో భాగం కావాలని సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగం రాష్ట్ర సమన్వయకర్త కస్తూరి భాస్కర ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆల్కాట్‌తోటలోని సత్యసాయి సమాజ సేవాకేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. రాష్ట్ర మహిళా ఆధ్యాత్మిక సమన్వయకర్త టి.అరుణ మాట్లాడుతూ దైవ సంకల్ప బలంతో ఆనందమయ జీవితం గడపడానికి నిరంతర ఆధ్యాత్మిక సాధన అవసరమన్నారు. రాష్ట్ర శిక్షకుడు పి.సాయి కార్తిక్, పి.సుధారాణి ప్రసంగించారు. సత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురుకులం కరస్పాండెంట్ అయోధ్యుల శ్యామసుందర్, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్తలు ఎస్‌వీ సాయిరాం, జి.సత్యవతి, జిల్లా సేవావిభాగ సమన్వయకర్త ఎస్.రోహిణి కుమార్, జిల్లా విద్యా విభాగ సమన్వయ కర్త ఎల్.శ్రీనివాసరాజు, జిల్లా మహిళా సంయుక్త యువజన విభాగ సమన్వయకర్త వై.రాధా ప్రశాంతి, స్థానిక సమాజ సేవా కేంద్ర అధ్యక్షుడు దండమూడి గిరిధర్ పాల్గొన్నారు.

నగరంలో అభివృద్ధి పరుగులు


మహిళతో మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్

- ఎంపీ, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌రామ్
- 14, 41వ డివిజన్లలో పర్యటన

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, ఆ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాల్సిన అవసరం ఉందని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక 14, 41వ డివిజన్లలో మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భరత్‌రామ్ మాట్లాడుతూ జగనన్న సీఎంగా ఉన్నంత కాలం పేదల సంక్షేమానికి లోటు ఉండదన్నారు. తాను ఎంపీగా నగరంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. వాటి వివరాలతో రూపొందించిన పోస్టర్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, విశ్వనగరంగా తీర్చిదిద్దాలన్నదే ప్రధాన సంకల్పమన్నారు. తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు.

నగరాభివృద్ధిపై చర్చకు సిద్ధమా?


సమావేశంలో మాట్లాడుతున్న రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీ పాలనలో నగరంలో జరిగిన అభివృద్ధిపై టీడీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు సవాల్ విసిరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులు తామే నగరాన్ని ఎక్కువగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు నగర అభివృద్ధిపై అవాస్తవాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ నగరంలో చేసిన అభివృద్ధిని ప్రజలందరూ మెచ్చుకుంటున్నారన్నారు. కంబాల చెరువు పార్కును ఎంపీ భరత్ రామ్ సంస్కరించి, సుందర నందన వనంగా తీర్చిదిద్దారన్నారు. తిలక్ రోడ్డు నుంచి వచ్చే ముంపునీటి నివారణ కోసం నాలుగు ఎకరాల తెలికుల చెరువు ప్రాంతాన్ని కేటాయించి స్టోరేజ్ ట్యాంకుగా మార్చారన్నారు. కంబాలచెరువు సెంటర్‌లో దండి మార్చ్ విగ్రహాలు, ఈట్ స్ట్రీట్, హ్యాపీ స్ట్రీట్, లాలాచెరువులో గ్లోగార్డెన్ పార్కు.. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన సీఎం జగన్ రోడ్ షోకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారన్నారు. బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీనివాస్ మాట్లాడుతూ భరత్ రామ్ ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలుస్తారని చెప్పటానికి ఆయన నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలే నిదర్శనమన్నారు. సమావేశంలో నందెపు శ్రీనివాస్, వాకచర్ల కృష్ణ, నీలం గణపతి, కురుమిల్లి శాంతి స్వరూప్, రొక్కం త్రినాథ్, కొమ్మోజు దుర్గారావు, సురేష్ పాల్గొన్నారు.

క్రూసిబుల్ ఇండస్ట్రీ అభివృద్ధికి కృషి


సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శ్రీనివాస్, మంత్రి వేణు

రాజమహేంద్రవరం రూరల్: క్రూసిబుల్ ఇండస్ట్రీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. మోరంపూడిలో మంగళవారం క్రూసిబుల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రూసిబుల్ కాలుష్య రహిత పరిశ్రమలన్నారు. క్రూసిబుల్ ఇండస్ట్రీ సమస్యలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు, ఇండస్ట్రీ యజమానులకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్‌గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మద్ది అనంత, దండి సాంబమూర్తి, సభ్యులు, పార్టీ నాయకులు గొందేశి శ్రీనివాసులు రెడ్డి, మెరపల శ్యామలరావు, కేత నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ప్రకాశం నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. ఆయా కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామన్నారు. ఆయన వెంట ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

సిటీలో నాలుగు నామినేషన్ల దాఖలు

రాజమహేంద్రవరం సిటీ: సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయని ఆర్ఓ, కమిషనర్ దినేష్ కుమార్ తెలిపారు. వైఎస్సార్ సీపీ తరఫున ఎంపీ భరత్ రామ్ రెండో సెట్, తెలుగుదేశం పార్టీ తరఫున ఆదిరెడ్డి భవాని ఒకసెట్, ఆదిరెడ్డి శ్రీనివాస్ తరఫున ఆదిరెడ్డి వీరరాఘవమ్మ 3వ సెట్, బహుజన సమాజ్ పార్టీ తరఫున సురేఖ పరమట ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లను నగరపాలక సంస్థలోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో స్వీకరిస్తామని తెలిపారు.

411 మందికి వైద్య పరీక్షలు

కడియం: ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పొట్టిలంకలో మంగళవారం 411 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో జి.రాజ్ మనోజ్, డాక్టర్ జి.స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 20 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి, ఇద్దరిని ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశారు.

బాలికల చదువుతో సమాజ వికాసం

మధురపూడి: బాలికలను చదివించడం, వారికి హక్కులు కల్పించడం ద్వారానే సమాజ వికాసం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ కోరుకొండ సీడీపీవో జె.ఝాన్సీరాణి అన్నారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీరాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు, లింగా నిర్ధారణ, అక్రమ రవాణాను అరికట్టాలంటే ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. చదువులో రాణిస్తున్న బాలికలు ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. బాల్య వివాహాలు సమాజానికి హానికరమన్నారు. హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం జి.రాజ్యలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె.మోహనలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి - సినిమాలు



శ్యామల :	గీతాంజలి మళ్లీ వచ్చింది
సూర్యమినీ :	పారిజాతపర్వం, దిఫస్ట్‌ఒమెన్
సూర్యప్యాలెస్ :	గాడ్జిల్లా అండ్ కాంగ్
స్వామి :	ది ఫ్యామిలీస్టార్
శివజ్యోతి :	లవ్‌గురు
అనుశ్రీ :	మంజుమ్మల్‌బాయ్స్
రాజా :	బడేమియా చోటేమియా
ఊర్వశి :	హ్యాపీడేస్
రంభ :	లవ్‌యుశంకర్
మేనక :	టెనెంట్
అప్సర :	టిల్లుస్క్వేర్
కుమారి :	మార్కెట్ మహాలక్ష్మి
నామవరం	
వీఎస్ మహల్ :	గీతాంజలి మళ్లీ వచ్చింది
ధవళేశ్వరం	
మురళీకృష్ణ :	గీతాంజలి మళ్లీ వచ్చింది